# ఇది లౌక్యం

మైనంపాటి భాస్కరరావు

ప్రసాద్‌కీ నాకూ స్నేహం కలవడమే చాల విచిత్రం. నేను చాల మొహమాటస్తుణ్ణి. సర్దుకుపోయే గుణం నాకు పుట్టుకతో వచ్చింది. ప్రసాద్ ప్రమాదాల్ని అడ్వంచర్‌నీ వెదుక్కుంటూ పోయే రకం. హైస్కూల్లో ఉన్నన్నాళ్ళూ, అతను ఇరుక్కున్న పోట్లాటలకు లెక్కలేదు. పది తన్నులుతిన్నా తిరిగి నాలుగు తన్నగల సమర్థత గలవాడు. భుక్తికి లోటులేని కుటుంబం. వాళ్ళకు ఏదో పల్లెలో భూములుండేవి. తను ఒక్కడే హైదరాబాద్‌లో వుంటూ చదువుకుంటూ వుండేవాడు. తన సినిమా. హోటల్ ఖర్చులు సులభంగా గడవడమే గాక మమ్మల్ని కూడ తనతో తిప్పుకుంటూ తనే ఖర్చు పెట్టేవాడు. ఆరోగ్యంగా వుండి చక్కటి బట్టలు వేసుకుని, జేబులో ఎప్పుడూ పది రూపాయలుంచుకు తిరిగే ప్రసాద్ స్నేహం అంటే అందరికి గ్లామర్‌గానే వుండేదిగానీ, అతనితో గాఢమైత్రి నాకొక్కడికే కుదిరింది. కారణం బహుశా నా మెతకతనమే కావచ్చును. అతని అభిప్రాయాలేవీ నాకు నచ్చినా నచ్చకపోయినా ఖండించకుండా ఏకీభవిస్తుండే వాణ్ణి. అందుకే ప్రసాద్‌కి నేనంటే అభిమానంగా వుండేది.

హైస్కూలు చదువు తర్వాత నేను పడుతూ, లేస్తూ బి. ఏ. పూర్తిచేశాను. ప్రసాద్ పాలిటెక్నిక్‌లో చేరి ఎల్. ఎమ్. ఇ. పూర్తిచేశాడు. తర్వాత తనెక్కడో ఉద్యోగం చేస్తున్నట్లు ఒక దొంగ సర్టిఫికేటు సృష్టించి నైట్ కాలేజీలో చేరి ఇంజనీరింగ్ డిగ్రీ పుచ్చుకున్నాడు. హైస్కూలు పూర్తికాగానే కొద్దిగా దూరమైన మేము మళ్ళీ ఎంప్లాయ్‌మెంటు ఎక్స్ఛేంజిలో కలిసి క్రమంగా చిన్నప్పటిస్నేహాన్ని పునరుద్ధరించుకున్నాం.

బి. ఏ. చదివిన నాకు గుమస్తా ఉద్యోగం తప్ప వేరొకటి రాదు. రావటానికి ఎన్నేళ్ళు పట్టినా ఆశ్చర్యంలేదు. కానీ అంత పెద్ద చదువు చదివిన ప్రసాద్‌కూడ నాలాగే కాళ్ళరిగేలా తిరుగుతుండటం విషాదకరమే.

ఒకరోజున అడిగాను "నేనైతే 'నైవేద్యం' ఏమీ సమర్పించుకోలేను కాబట్టి ఎక్కడా ఉద్యోగం సంపాదించుకోలేకుండా వున్నాను. నీకేమోయ్ పారెయ్ ఒక పది వేలు. నిన్ను వెతుక్కుంటూ వస్తుంది ఉద్యోగం."

"అట్లా అనకు మూర్తీ. ధనం వెదజల్లే పరిస్థితే వుంటే ఈ తిరుగుడెందుకు. ముగ్గురు చెల్లెళ్ళ పెళ్ళికీ, నా చదువుకీ చాలవరకు భూములన్నీ అమ్మేశాం. ఇప్పుడు విచారించాల్సి వస్తోంది. డిగ్రీ చేతబడగానే పోస్టింగ్ ఆర్డర్స్ కూడా వస్తాయనే భ్రమలో ఉండేవాళ్ళం. అప్పుడు ఇంజనీర్లకు కూడ నిరుద్యోగ సమస్య దాపరిస్తుందనుకోలేదు. ఇప్పుడు నా స్వశక్తితోనే ఏదో ఒకదారి చూసుకోవాలి."

"కాఫీ అయిందా" ఆలోచనల్లోంచి తెప్పరిల్లి ఎదురుగా నవ్వుతూ నిలుచున్న

ప్రసాద్‌ని చూశాను.

"నువ్వు రాకుండా నేనా" ఇలా అనడంలో ఎన్నో అర్థాలు. అతను రాకుండానే కాఫీ తాగేందుకు డబ్బులేవీ, నా దగ్గర.

"సారీ. కొద్దిగా ఆలస్యమైంది కదూ. మా బాబాయి వాళ్ళింటికి వెళ్ళొస్తున్నాను."

"ఏం గిరాకీ"

"ఏముంది. మామూలే. ఉద్యోగం వేయిస్తాడేమోనని"

"నాక్కూడా ఇప్పించరాదూ."

"సరేలే. ఏదో సామెత చెప్పినట్లు! ఎవరో మా దూరపు బంధువొకాయన బొంబాయిలో ఏదో పెద్ద కంపెనీలో పనిచేస్తున్నాట్ట. రేపు ఈ వూరి కొస్తాట్ట. ఆయన్నొకళ్ళే కలవమంటాడు."

"పనవుతుందా?"

"భలేవాడివోయ్ మూర్తీ. పనులంత త్వరగా అవుతాయా. అందులో మనబోటి వాళ్ళ పనులు. అంతా విని 'చూస్తాం' అంటారు. ఆ తర్వాత ఇంతే సంగతులు. ఇదేమన్నా కొత్తా మనకి. అయినా చెప్పలేంలే ఎవరివల్ల ఏ ఉద్యోగం రానున్నదో" నవ్వాడు ప్రసాద్ "నీ సంగతేమయింది. వెళ్ళావా ఎంప్లాయ్‌మెంటు ఎక్స్ఛేంజికి?"

"ఆ. వెళ్ళానూ రానూ వచ్చాను."

"ఏం?"

"ఏముంది? నువ్వు టైప్, షార్టుహాండు కూడా పాసయితే తప్ప ఉద్యోగం త్వరగా రాదు లేకపోతే ఇట్లా ఏ ఆరునెల్లకో ఒక్క ఇంటర్వ్యూ మాత్రమే వస్తుంది అనిచెప్పాడు రామారావ్."

"మరి నేర్చుకోరాదూ. నేను కూడా ఇది వరకే చెప్పాను కదా ఆ మాట."

"మంచి చెప్తే వినే బుద్ధే వుంటే ఇలా ఏంమవుతుంటాం? అయిందేదో అయింది. రేపు ఫస్టునుంచీ క్లాసుల్లో చేరతాను.

హోటల్లోకి వెళ్ళాం

"ఏం కావాలి సార్, పెసరట్టు - రోస్టు చెప్పమంటారా."


చిరునవ్వుతో వినయంగా మర్యాదగా పలకరించాడు సర్వరు. సర్వర్లలో కూడ మర్యాదగా ఉండే వాళ్లుంటారు అక్కడక్కడ. మేము ఆ హోటల్లో రోజూ అలవాటుగా ఒకే టేబుల్ దగ్గర కూచుంటాం. సాధారణంగా ఆ సర్వరే మాకు సప్లయిచేస్తూంటాడు. అతని పేరు గణేశ్. ఇరవై రెండు, ఇరవై మూడేళ్ళుంటాయి. తెలివైన మొహం. తెల్లగా పొడుగ్గా ఉంటాడు. ఎప్పుడూ సంతోషంగా వున్నట్లుగా కనబడతాడు. హోటల్ యూనిఫాం తెల్లబుష్ కోటు. తెల్లపాంటు అతనికి బాగా నప్పాయి.

"వద్దొద్దు. కాఫీ తీసుకురా" అన్నాను నేను తొందరగా, మొహమాట పడుతూ. మరి బిల్లు పే చేసేది ప్రసాద్ కదా.

మాటవరసకన్నా నేవద్దనక పోతే ఎలా. ప్రసాద్ బలవంతం చెయ్యలేదు.

"వన్‌బై టూ కాఫీ" అని సర్వర్‌తో చెప్పి, 'సరిగ్గా ఆరు రూపాయలుంది మూర్తీ' రేపు వాళ్ళింటికి వెళ్ళేటప్పుడు ఏమన్నా పళ్ళుకొనుక్కొని తీసుకువెళ్తే బాగుంటుంది కదూ. యాపిల్సు కొనమన్నావా? అన్నాడు నాతో.

"రెండు యాపిల్సూ, ఒక అరడజను బత్తాయిపళ్ళు కొను. కొద్దిగా ఎక్కువగా కనిపిస్తాయి" అని సలహా ఇచ్చాను. గణేశ్ ఒక్క కాఫీని రెండు కప్పులలోపోసి తీసుకు వచ్చాడు. పేరుకి ఒక్క కాఫీనేగానీ దాదాపు రెండు కప్పుల నిండా తీసుకొచ్చాడు. నేను అతని వైపు నవ్వుతూ చూశాను. "థ్యాంక్స్" అని చెప్తే అసహ్యంగా ఉంటుంది కదా మౌనంగానే నా భావం అతని కర్థమయ్యేలా చూశాను. ఇది మొదటిసారి కాదు. గణేశ్‌కి మా మీద ఎందుకో అభిమానం. ఒక కాఫీ చెపితే రెండు కప్పులకు సరిపడా తెస్తాడు. అడక్కుండానే నెట్స్.



# ఆరోగ్యనిధి

డా. ఎస్. ఆంజనేయులు

## 39. టాన్సిల్స్

గొంతులో నాలుక కిరువైపులా వుంటాయి టాన్సిల్స్. టాన్సిల్స్ పెరిగితే పిల్లలు ఎదగరనే దురభిప్రాయ మున్నది మనవారిలో. శాస్త్రరీత్యా ఆలోచిస్తే ఈ అభిప్రాయానికి ఆధారాలు లేనే లేవు. టాన్సిల్స్‌వల్ల కొన్ని ప్రయోజనాలున్నాయి. ఇవి గొంతులో అంగరక్షకులుగా పనిచేస్తూ మనం తీసుకునే ఆహారంలో, నీటిలోవుండే రోగక్రిములను కడుపులోనికి పోకుండా అడ్డుకుంటాయి. వీటివల్ల మనం కొన్ని రోగాలనుండి కాపాడబడుతున్నామనటంలో అతిశయోక్తి ఏమిలేదు.

అయితే మాటి మాటికి టాన్సిల్స్ నొప్పిచేస్తున్నా, చీము పడుతున్నా లేదా మింగటానికి అడ్డుకుంటున్నా వాటిని తీయించుకోక తప్పదు. మనకు రక్షణ కలిగించే వాటిని తీయించుకోటమా? అవును.... పై లక్షణాలు కనుపించాక వాటి వల్ల కలిగే ప్రయోజనాలకన్నా వచ్చే ప్రమాదాలే జాస్తి. బాధపెట్టే టాన్సిల్స్ గనుక వుంటే మందులకు నిర్ణీతకాలంలో ఏ విధమయిన మార్పు కలగకపోతే వెంటనే తీయించుకోవటం విజ్ఞతే అవుతుంది. ఆపరేషన్ అని ఆలోచించాల్సిన పనేమి లేదు. చాలా చిన్నపని కొద్ది నిమిషాల్లో చేయదగిందీనూ. అశ్రద్ధ చేస్తే మాత్రం రోగక్రిములు గొంతునుండి ఊపిరి తిత్తులలోనికిచేరి వాటిని పాడుచేసే అవకాశంకూడా వుంది.

---

సాంబార్ రెండోసారి తెచ్చిపెడుతుంటాడు. ప్రసాద్ రెండోసారి సాంబార్ లేకుండా ఇడ్లీ తినడు. కూర లేకుండా దోశె తినడు. మేమున్నంతసేపూ గణేశ్ మా టేబుల్ దగ్గరే తారట్లాడుతాడు. నా చేతిలో పేపరుంటే అది తీసుకుని చదివి ఇస్తుంటాడు. అలాగని అతిగా వెయ్యడు. ఎంతలో ఉండాలో అంతలో వుంటాడు. అతని మర్యాదా మన్ననా మా కెంతో ఇష్టం.

ఆ కాఫీ తాగి ఒక అరగంట కబుర్లు చెప్పుకుని బయట పడ్డాం.

రేపు నాకు ఇక్కడికి రావడం వీలుకాదు. ఎల్లుండి కలుద్దాం' అన్నాడు ప్రసాద్.

రెండురోజుల తర్వాత అక్కడే కలుసుకున్నాం మళ్ళీ.

"పండా. కాయా" అన్నాను.

"రెండూ కాదు. ఎక్కడున్నా ఖాళీలుంటే కబురంపిస్తా నన్నాడాయన. అంటే ఇక పోయిరా పిచ్చి తండ్రీ" అని మర్యాదగా చెప్పాడన్నమాట. నీ సంగతేమయింది?"

"మామూలే".

"పోనిద్దూ, వెధవ గొడవ, రోజూ ఉండే దేగా, ఇవ్వాళ ఉన్న డబ్బులు పెట్టి సరదాగా సినిమా చూద్దాం పద."

ఇద్దరం హోటల్లోకి నడిచాం. మమ్మల్ని చూడగానే సంతోషంతో చేటంత మొహం చేసుకుని వచ్చాడు గణేష్.

నేను ప్రశ్నార్థకంగా చూశాను అతని వైపు. చేతిలో వున్న జాంగ్రీ ప్లేటు మా ముందరుంచాడు.

"సార్, స్వీట్ తీసుకోండి సార్. భగవంతుడి దయవల్ల "ఈ రోజు నాకు చాల శుభదినం సార్!"

"ఏమిటి విశేషం!"

"నేను మెట్రిక్ పాసయ్యాను సార్!"

"కంగ్రాచ్యులేషన్స్" అన్నాం యిద్దరం ఏకకంఠంతో.

"చాల థేంక్స్ సార్!"

"ఈ స్వీట్ వద్దులే. ఇవ్వాళ డబ్బుల్లేవు."

"ఇది బిల్లులో కలపదు సార్!" అని నవ్వి "హోటల్లో ఒక్క స్వీట్ లెక్కలోకి రాకపోతే ఏం నష్టం సార్! మీ లాంటి శ్రేయోభిలాషులను సంతోష పెట్టగలిగితే అదే చాలు సార్!"

నాకు అతని అభిమానానికి కళ్ళు చెమర్చాయి. పాపం, ఏమౌతుంది అతనికి మాకో స్వీట్ పెడితే. గణేష్ మొహం మతాబులా వెలిగిపోతుంది.

"మా అమ్మా, నాన్న చాల సంతోషించారు సార్, మీ లాగే! నాక్కూడా ఏదన్నా చిన్న క్లర్క్ ఉద్యోగం దొరికితే మేంకూడ సుఖంగా వుంటాం సార్!" అని గడ గడ చెప్తున్నాడు.

మేమిద్దరం కూడ చాల సంతోషించాం.

గణేశ్ స్నేహపాత్రుడు అల్ప సంతోషి. అతనికి మేలు కలగాలని మనసార దేవుణ్ణి ప్రార్థించాను.

"నీకు శలవు ఉన్నరోజున ఒక సారి మా యింటికి రా గణేశ్" అని ఆహ్వానించాను ఆప్యాయంగా.

"తప్పకుండా సార్. ఒక రోజు వచ్చి మీ ఇద్దరి దర్శనం చేసుకుంటాను సార్" అన్నాడు వినయంగా.

"మెట్రిక్ అయింది కదా, ఇంటర్‌కి కడతావా?"

"చూడాలి సార్" ముందర ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజిలో రిజిష్టర్ చేయించుకోవాలి."

"చెప్పు. షార్టు హేండ్ కూడ నేర్చుకో లేకపోతే నా మోస్తరుగానే ఊరికే ఇంటర్వ్యూలకెళ్ళి తిరిగి రావడమౌతుంది.

"మీ సలహా తప్పకుండా పాటిస్తాను సార్" అన్నాడు చేతులు కట్టుకుని.

"ఎక్కడున్నా వేకెన్సీలున్నట్టు తెలిస్తే నాకు చెప్పండి సార్, అప్లై చేస్తుంటాను."

"తప్పకుండా".

మళ్ళీ అతనికి అభినందనలు తెలిపి ఇంటి దారి పట్టాం.

ఒక శుక్రవారంనాడు మధ్యాహ్నం వచ్చాడు గణేశ్ మా యింటికి, ఆ రోజు అతనికి శెలవు కాబోలు. నాకు ప్రతిరోజు శెలవు దినమే కావడం వల్ల భోంచేసి పడుకుని నిద్రపోతున్నాను.

వచ్చిన వాడు నన్ను నిద్రలేపలేదు. మూడున్నరకు నేను లేచేదాకా అలానే కూర్చున్నాడు. నిద్రలేవగానే అమ్మ చెప్పింది "నీ కోసం ఎవరో ఒకతను వచ్చి వాట్లో కూచుని ఉన్నాడురా' అని.

గణేశ్ వచ్చి ఉంటాడని అనుకోలేదు నేను.

వెళ్ళిచూసి సంతోషంతో పలకరించాను.

"ఏం గణేశ్, గుర్తుంచుకుని వచ్చావే. ఇల్లు కనుక్కోవడం కష్టమయిందా.'

"అబ్బే ఏంలేదు సార్. సులభంగానే దొరికింది అడ్రసు. సమయానికి ఒక నోసు

మూస్ కనిపడ్డాడు. అడిగితే ఇల్లు చూపించాడు' అన్నాడు.

"ఇప్పుడే వస్తాను' అని లోపలి కెళ్ళి మొహం కడుక్కొని. బట్టలు మార్చుకుని రెండు గ్లాసుల్లో కాఫీ పట్టుకుని వచ్చాను.

"తీసుకో గణేశ్."

"అబ్బే. ఎందుకు సార్ ఇప్పుడు" అంటూ మొహమాట పడుతూ తాగాడు కాఫీ.

ఆ తర్వాత ఇద్దరం అలా బజార్లోకి పోయాం. మాటల్లో తన పరిస్థితి అంతా వివరంగా చెప్పాడు. వాళ్ళ తాతల కాలంలో బాగా బతికినవాళ్ళట. అతని తండ్రి హయాం వచ్చేసరికి పూట గడవటమే గగనమయ్యే పరిస్థితిలోపడ్డారు. కష్టాల్ని గుండెధైర్యంతో ఎదుర్కోలేని తండ్రి ఇల్లు వదలి దేశాలు పట్టి పోయాడు. కొన్నాళ్ళు పస్తులబాధ చవి చూసినతర్వాత ఎనిమిదో క్లాసు చదువుతున్న గణేశ్ చదువు మానేసి హోటల్లో క్లీనరుగా చేరాడు. మెల్లిగా క్లీనరు నుంచి సర్వరయ్యాడు గణేశ్. ఇప్పుడతనికి నెలకు నలభై రూపాయలూ. యూనిఫాం ఇస్తారు. తన తిండీ తిప్పలు హోటల్లోనే గడిచి పోతాయి. ఇంట్లో తల్లీ చెల్లెళ్ళని పోషించటమే అతనికి ప్రాణసంకటం. తమ్ముళ్ళు లేరుగానీ. వుంటే వాళ్ళని కూడ హోటల్లో చేర్చి వేన్నీళ్ళకు చన్నీళ్ళు తోడులాగా ఏదో ఎపింగా సంసారాన్ని ఈదేవాడి నంటాడతను.

"ఇప్పుడు కనీసం ఏదన్నా ఒక నూటయాభై రెండొందల ఉద్యోగం దొరికితే అదే నా పాలిట భాగ్యలక్ష్మి సార్" అన్నాడు.

ఇదంతా వింటూంటే నాకు చాల సిగ్గేసింది. తనకోసం. తన కుటుంబంకోసం సర్వరు పని చెయ్యడానికి కూడ సిద్ధపడ్డాడు గణేష్. నేను గుమాస్తా వుద్యోగం తప్ప చెయ్యలేను. పాల్స్ ప్రిస్టేజ్. భేషజం.

ఆ తర్వాత ఎక్కడన్నా ఉద్యోగాలు ఖాళీ వున్నాయని తెలిస్తే గణేష్కి కూడ చెప్పేవాళ్ళం. అతనూ మాలాగే వెళ్ళి మళ్ళ ఎతు యూపుకుంటూ వచ్చేవాడు.

ఒకరోజు నేనూ. ప్రసాద్ హోటల్లోనే కూర్చుని మాట్లాడుకుంటున్నాం.

"ఏం తీసుకుంటారు సార్" అంటూ వచ్చాడు గణేశ్.

"కాఫీ" అన్నాడు ప్రసాద్.

కాఫీ వచ్చింది. చిక్కటి కాఫీ చప్పరిస్తూ. "గురూ. ఒక బ్రహ్మాండమైన ప్లాను వేశాము" అన్నాడు ప్రసాద్.

"ఏమిటి. ఏదన్నా బాంక్కి కన్నమేద్దామా"

"బాంకుతో పనేకాని, కన్నమెయ్యడం కాదు."

"మరేమిటి".

"లోన్ తీసుకుంటాను. ఒక చిన్న ఇండస్ట్రి పెడదాం. నేను ప్రొప్రైటర్ని నువ్వు మేనేజరు. బావుందా ?"

"బావుంది కాని నీకు తెలుసో తెలియదో. మన పెట్టుబడి కూడ ఒక పదివేలు పెడితే గాని వాళ్ళు లోన్ ఇవ్వరు."

"చెప్పేది పొంతం విను" అన్నాడు ఉత్సాహంగా."

"ఊ. చెప్పు"

"నాకు ఇంజనీరింగ్లో డిగ్రీ ఉంది కదా. సెల్ఫ్ ఎంప్లాయ్మెంటు స్కీమ్ కింద లోన్ తీసుకుని స్మాల్ స్కేల్ ఇండస్ట్రి పెట్టొచ్చు. నువ్వు చెప్పినట్లు మనంకూడ ముందర కొంత పెట్టుబడి పెట్టాలనుకో. దానికీకూడ మార్గం ఆలోచించాను.

"ఏమిటది" అన్నాను కుతూహలంగా.

"తక్షణం పెళ్ళి చేసుకోబోతున్నాను" అన్నాడు సీరియస్గా మొహంపెట్టి.

"పెళ్ళికి దీనికీ ఏమిటి లంకె" అనబోయి

అంతలోనే అర్థంకాగా "ఓరి పిడుగా" అన్నాను సంభ్రమంతో.

"అర్థమయిందా. బుద్ధిగా కట్నంతో వచ్చే అమ్మాయిని చేసుకుని ఆ కట్నాన్ని ఇలా సద్వినియోగం పరుస్తానన్న మాట."

'వరకట్న దురాచారం' గురించి లెక్చరిచ్చే మూడ్‌లో లేను నేను. ఉత్సాహంగా వుంది అతను చెప్పిన ఐడియా విన్న తర్వాత.

"ఆ డబ్బు పెట్టి ఏదన్నా ఉద్యోగమే సంపాదించుకోవచ్చుగా?" అన్నాను కాసేపాగి.

"ఇప్పుడెవడి క్యూలోయ్ బోడి ఉద్యోగం! ఇండస్ట్రీ పెట్టుకుంటే నాకు నేనే బాస్‌ని. నేను బాగుపడడమే కాకుండా పది మందికి ఉపాధి కల్పించవచ్చు. అవునా?"

"నిజమే"నని ఒప్పుకున్నాను.

ఆ తర్వాత కొద్దిరోజుల్లోనే ఒక సంబంధం కుదిరింది ప్రసాద్‌కి. తాంబూలాలు తీసుకున్నారు. అడ్వాన్సుగా కట్నం తీసేసుకున్నాడు ప్రసాద్. అమ్మాయిని చూడ్డానికి వెళ్ళినపుడు గణేశ్ కూడా వచ్చాడు మాతో. ఆ రోజు శెలవు పెట్టేసి ప్రసాద్ ఇంటి దగ్గరనే వుండి చిన్న చిన్న పనులన్నీ తనే కలగజేసుకుని చేసేశాడు. పెళ్ళివాళ్ళింటికి వెళ్ళడానికి టాక్సీ పిలవడానికి కూడ పరిగెత్తి వెళ్ళింది గణేశే. మాతో ఇతనికేం అనుబంధమో అనుకున్నాను నేను. ఆనాటికి, ఆనాటికి అతను మా రెండు కుటుంబాలకు సన్నిహితుడవుతున్నాడు.

ఒక మంచి రోజు చూసి బ్యాంకులో అప్లికేషన్ పెట్టాడు ప్రసాద్. ఏజంటు చాల మర్యాదగా ప్రోత్సాహంగా మాట్లాడి ప్రసాద్ లాంటి చదువుకున్నవాళ్ళు, ఉత్సాహవంతులూ, అందరూ గవర్నమెంటు ఉద్యోగాల కోసమే ఎదురు చూడరాదనీ, ఎవరంతట వాళ్ళు చిన్నవ్యాపారమో, పరిశ్రమో పెట్టుకుంటేతప్ప మన దేశం బాగుపడదని చెప్పాడు. తరువాత ఒక జూనియర్ ఆఫీసర్‌ని పిలిచి ప్రసాద్ పని చూడమని చెప్పి 'ఈయనతో డిస్కస్ చెయ్యండి. త్వరలోనే మీ లోన్ గ్రాంట్ చేస్తాం" అన్నాడు. ప్రసాద్ హృదయం ఆనందంతో గంతులు వేసింది. ఆ జూనియర్ ఆఫీసర్

## ఆకలి

ఆవులిస్తూ లేచాను కళ్ళు నులుముకుంటూ
ఆకలి చిక్కుల్ని దహిస్తోంది
సూర్యుడు ప్రాచీరేఖమీద ఉన్నాడు
అలమారుమీద ఆపిల్ పండులా
నామీదికి నేనే ఎక్కాను
దాన్ని అందుకుని తిందామని
ఎండ కండల్లా వ్రేలాడుతోంది
ఆకాశపు మాంసపు అంచుల్నించి
నేను క్రూరమైన మాంసాహారిని
రోజూ పెన్నుతిని గ్లాసెడు
నా చెమట తాగి తేన్చేవాడు
నున్నగా టొమేటో పండులా
ఉన్నాడు
నా యెదట

తిమి తిమింగలాల్లాంటి వాక్యాలతో
వాడ్ని తిడతా
వాడ్ని తిని
సముద్రాన్ని గట గట తాగివేస్తా

—గుంటూరు శేషేంద్ర శర్మ

చాల చిన్నవాడు. పట్టుమని పాతికేళ్లుకూడ ఉండవు. చాల సహృదయంతో సలహాలు చెప్పి రూల్సు వివరించాడు.

ప్రసాద్ ఇండస్ట్రీ పెడతాడని తెలియగానే గణేశ్ తనకికూడ దానిలో ఉద్యోగం ఇప్పించమన్నాడు.

"తప్పకుండా" అన్నాడు ప్రసాద్.

నా స్నేహితుడు ప్రయోజకుడవుతున్నాడని, అతని దగ్గరే నాకు ఉద్యోగం దొరుకుతుందని తెలిసి మా అమ్మా నాన్నా చాల సంతోషించారు.

నెలరోజుల్లో నాలుగైదుసార్లు బాంక్‌కి వెళ్లాడు ప్రసాద్.

రావలసిన అగ్రిమెంటు కాయితాలన్నీ స్టాంపు పేపరుమీద టైప్‌చేసి ఇచ్చింది బ్యాంకులో టైపిస్టు అమ్మాయి. తర్వాత వారం రోజుల్లో శాంక్షనయిన లోనుకి సరిపడా మిషనరీకి ఆర్డరిచ్చాడు. బ్యాంకు నేరుగా మెషినరీ కంపెనీకి డబ్బు చెల్లించింది.

ఒక శుభదినాన "ప్రసాద్ ఇండస్ట్రీస్" పని ప్రారంభించింది. ప్రారంభోత్సవం రోజు నడుం బిగగట్టుకుని పని చేశాడు గణేశ్ అక్కడ. నన్ను మేనేజర్‌గా వేసుకొని మొదటి నెలకు రెండొందల యాభై ఇస్తాను. కాస్త నిలదొక్కుకున్న తర్వాత మంచి పేకేలు ఇస్తాను" అన్నాడు ప్రసాద్. వెంటనే ఒప్పుకున్నాను.

మర్నాడు ప్రొద్దునే ఆఫీసుకు బయలుదేరుతూ "ఆనంద విలాస్"కి వెళ్ళాను.

"కాఫీయా సార్" అంటూ వచ్చాడు గణేష్ నవ్వుతూ.

తలూపాను.

"వేడివేడి కాఫీ తెచ్చిపెట్టాడు. చిక్కగా నెస్‌కాఫీ కన్నా రుచిగా ఉంది.

"నిన్నెప్పట్నుంచిచేరమన్నాడుప్రసాద్."

"క్లర్కుపోస్టులో ఇప్పుడప్పుడే ఎవర్నీ వేసుకోవడంలేదు. తర్వాత కనబడమన్నారు సార్" అన్నాడు దిగులుగా.

'అదేమిటి' అన్నాను ఆశ్చర్యపోతూ. 'కనీసం ఒక్క క్లర్కునన్నా తీసుకోవాలని అన్నాడే నిన్న' అని "సరే తీసుకుంటాలే. నిన్నుగాక ఇంకెవర్ని తీసుకుంటాడు ప్రసాద్" అని ధైర్యం చెప్పాను.

ఆఫీసుకి వెళ్ళగానే ప్రసాద్‌ని కలుసుకుని మాట్లాడేదాక తోచలేదు. అతని సమాధానం విని నిర్ఘాంత పోయాను.

"మూర్తీ దేముడి దయవల్ల ఇండస్ట్రీ పెట్టగలిగాం. ఇది పైకి రావాలంటావా వద్దా"

"లక్షణంగా పైకి రావాలి"


"మరింక గణేశ్ పేరెత్తకు"

"ఎందుకని" కొంచెం కోపంగా అన్నాను.

"ఎందుకా. విను. మనం ఎప్పుడు హోటలు కెళ్ళినా నవ్వుతూ మాట్లాడుతూ మనకు ఇవ్వాల్సిన దానికన్నా ఎక్కువ ఇచ్చేవాడు. నెస్ కాఫీలాంటి కాఫీ ఇచ్చేవాడు. అప్పుడప్పుడు స్వీట్లు ఇచ్చి బిల్లులో చూపించేవాడు కాదు. ఎందుకు? మన దగ్గర మంచివాడని పించుకోడానికి. కానీ అతని యజమానికి కలిగే నష్టం ఆలోచించలేదు. అతనిలో మంచితనం మాత్రం చూశావు నువ్వు. అతనిలోని స్వామిద్రోహం కూడ చూశాను నేను. మూర్తి, అతనికి ఉద్యోగం ఇస్తే రేపు నాకు మాత్రం అలాగే చెయ్యడని ఏమిటి గ్యారంటీ."

గణేశ్ ఇచ్చిన కాఫీ ఇంకా అరగలేదు. కడుపులో బరువుగా అనిపించింది నాకు.

ఇది లోకం. ఇదే లౌక్యం. ★



ఎన్ని? పి. వి. సాయిరాం